

# ఇంటిలోని బోరు

'రంగధామ్'

# ఇంటిలోని పోరు

వీళ్ళు ఖాళీ చేసేసేవాడు. పైగా మేడమీద, ఇటు తలి వరండాలో నుల్చుంటే, సుశీలా, భారతులు ఇంట్లో ఎక్కడున్నా కన్పిస్తారు పూర్వం అసలటు వచ్చేవాడేకాదు ఇప్పుడు ఇతని స్నేహితు లరడజను మంది అక్కడే ఇరవై నాలుగు గంటలూ మకాం వెయ్య నారంభించారు మరో విశేషమేమంటే రమణరావుకి ఈమధ్య ఇద్దరు అతిథులు (అక్టోబరు పరీక్షకు వచ్చిన వాళ్ళు) కూడాను వాళ్ళు వీళ్ళు తెగవాడతారు రాత్రి రెండింటిదాకా లైట్లు వేసి చదువుతారు ఆ లైట్లూ, ఆ గొడవతో సుశీలా, భారతులకు మతి పోయినంత పనైంది ఆ అతిథుల్ని ఏమైనాఅంటే, రమణరావు ఇంటి వాళ్ళమీద విరుచుకు పడ్తాడు

ఒకనాడైతే భారతి ప్రొద్దున్న బాత్‌రూమ్‌లో ఖాళీ డమ్మాని చూసి,కండ్ల వెంట నీళ్ళు కార్చేసింది ఆ క్షణంలో అతనిని రూము ఖాళీ చేయించమని తండ్రితో చెప్పింది అంతేకాక అతను రూము ఖాళీ చేసేదాకా ఇంట్లో వంట చెయ్యననీ, తను భోజనం చెయ్యనని పంతం పట్టింది కృష్ణారావు గారు గాభరాగా వెళ్ళి, మళ్ళీ రమణరావుని అడిగాడు రూము ఖాళీ చెయ్యమని తను రూము ఖాళీ చెయ్యడానికి మరొక రెన్నెల్లయినా టైమ్ కావాలని నిర్లక్ష్యంగా జవాబు చెప్పాడు పైగా, మాటి మాటికి తన వద్దకువచ్చి ఇలా చెప్పడం బాగులేదనీ, మళ్ళీ ఆయన ఆ విషయం చెప్పడానికి వస్తే మర్యాద దక్కదనీ గట్టిగా చెప్పాడు దానికి ఆయనకు కోపం వచ్చింది గట్టిగా మాట్లాడసాగారు అతనంతకన్నా గట్టిగా మాట్లాడాడు పెద్ద గొడవయింది ఒకవైపు రమణరావూ అతని స్నేహితులూ, మరొకవైపు క్రిష్ణారావుగారూ గట్టిగా కేక లేసుకొని వాదించుకోవడం ఆ వీధిలో వాళ్ళంతా చూశారు అరచి, అరచి, చివరకు చేసేదేమీలేక కృష్ణారావుగారు ఇంట్లోకి వెళ్ళిపోయారు రమణరావూ, అతని స్నేహితులూ, అసలు ఆ రూము ఖాళీ చెయ్యనే వద్దనుకున్నారు

భారతి ఆరోజు భోంచెయ్యలేదుగాని వంటచేసింది ఆ వీధిలోవున్న వాళ్ళందరకూ చక్కటి చర్చనీయాంశం దొరికింది! కొందరు రమణరావుకి రూము ఖాళీ చెయ్యద్దని సలహా ఇచ్చారు. మరి కొందరు కృష్ణారావుగారితో, అతనిమీద పోలీసు రిపోర్టిమ్మన్నారు కాని దానివలన అంత లాభం ఉండదేమోనని కూడా అన్నారు

వీళ్ళిద్దరిలో ఎవరి దగ్గర వాళ్ళ మాటలు పలికారు వీధిలోని వాళ్ళంతా వాళ్ళ కోరిక ఒక్కటే ఈ మంట ఇంతతో చల్లారి పోకూడదు చల్లారితే వాళ్ళకానందం ఏదీ?

కృష్ణారావుగారు, రమణరావు నిర్లక్ష్యానికీ, పొగరుబోతు తనానికి తనలో మండిపడ్డారు తనే గనక, తల్చుకుంటే ఏమైనా చెయ్యగలననుకున్నారు–ఒంటరిగా కూర్చుని, తనలో! అసలు దగ్గరికివెళ్ళి ఈ దవడా, ఆ దవడా వాయగొడ్తే ఏడ్చుకుంటూ పోడూ! అంతదాకా ఎందుకూ తనని రూము బయటికి వెళ్ళమని రమణరావు అన్నప్పుడు, 'ఫో! ఇది నా ఇల్లు', అని మెడబట్టి రూము బయటికి గెంటి, అక్కడనుంచి, మెట్ల దగ్గర అతను నిల్చున్నప్పుడు మెట్లమీదనుండి క్రిందికి తోసేస్తే అతను మెట్లమీదనుండి దొర్లుకుంటూ ప్రాణం వదిలెయ్యడూ? అయినా, అసలంత పనెందుకు? అని వూరుకోవడంగానీ, అతన్ని తను చావగొట్టడం చాలా సులభం! వచ్చిన చిక్కల్లా మనది గాంధీ దేశం అయిపోయి, అహింసంటే పెద్దవాళ్ళకి (కృష్ణారావుగారిలాంటి వాళ్ళకు) బ్రహ్మాండమైన గురి ఏర్పడ్డంవలన ఇలాంటి పని చెయ్యబుద్ధి వెయ్యదు కాని అంతమాత్రాన కృష్ణారావుగారిలాంటి వాళ్ళను రమణరావులాంటివాళ్ళు నిరసనగా చూడడం ఎంతమాత్రం తగదు కాలం మారిపోయి పెద్దవాళ్ళంటే భయ భక్తులు బొత్తిగా నశించినప్పుడు, ఈ కుర్రాళ్ళతో తగువు తెచ్చుకోవడంకంటే వూరుకోవడం ఉత్తమం అనే నిర్ణయానికి వచ్చారు కృష్ణారావుగారు

రమణరావుని ఖాళీ చేయించడం, తమ తండ్రికి అలవికాని పని అని సుశీలా భారతులు గ్రహించారు వాళ్ళకి దిగులూ, నీరసం, విచారం అన్నీ ఒక్కసారిగా పట్టుకున్నాయి. ఈ పీడ వదిలిస్తే ఒకటీ—ఒకటేమిటి అయిదు—కొబ్బరికాయలు కొట్టుకుంటామని ఆ ఏడుకొండలవాడికి మొక్కుకున్నారు

దేముడు దయతల్చి పంపించినట్లు, కృష్ణారావుగారి చెల్లెలు కొడుకు, సుబ్బారావు (బావ!) కలకత్తానుంచి వైజాగ్‌వెళ్తూ, ఒకపూట వీళ్ళింట్లో ఉండిపోదామని వచ్చాడు అతను వైజాగ్‌లో ఇంజనీరింగు చదువుతున్నాడు భారతి అంటే అతనికి చాలా ఇది! (ప్రేమన్నమాట) అతను హడావుడిగా రైలు దిగివచ్చిన కొద్దిసేపట్లోనే, రమణరావు గొడవంతా తెలిసిపోయింది ఆ పూటే వెళ్ళిపోదామనుకున్నవాడు, వీళ్ళను, అంటే ముఖ్యంగా భారతిని, ఈ స్థితిలో వదిలి వెళ్ళడానికి మనసురాక రమణరావుతో చెప్పి ఖాళీ చేయించేసి మరీ వెళ్ళిపోతానని ఆగిపోయాడు మరదళ్ళు చాలా సంతోషించారు

ఇంజనీర్లు 'డాములు కట్టటం, ఫ్యాక్టరీలు కట్టించి మెషీన్లు నడపటంలాంటి పనులు సులభంగా చెయ్యగలరుకాని, రమణరావులాంటి యువకుల్ని రూము ఖాళీ చేయించాలంటే, చాలి కష్టపడాలి ఆ విషయం రమణరావుతో మాట్లాడిన కొద్ది సేపటిలోనే తెలుసుకున్నాడు సుబ్బారావు అసలు రమణరావుకి సుబ్బారావుని చూడగానే కోపం వచ్చింది ఇతను రూము విషయం ఎత్తగానే లసలు ఈ రూము నేను ఖాళీ చెయ్యనే చెయ్యను' అని గట్టిగా చెప్పాడు రమణరావు

బలా బలాలు పరీక్షిస్తే, రమణరావులాంటి టెన్నిస్ ఛాంపియన్‌తో తను కుస్తీపట్టి కూడా నెగ్గలేనని గ్రహించాడు సుబ్బారావు అందువల్ల ఇతర ఉపాయాలని అన్వేషించవలసి వచ్చింది. ఆ రాత్రంతా సుబ్బారావు హృదయం, కుత కుత ఉడికిపోయింది ఛ! ఎంత 'ఇన్సల్టు!' భారతి ముందు తను ఎలా తలెత్తుకు తిరగగలడు! రమణరావుని రూము ఖాళీ చేయిస్తానని ఆమెకు వాగ్దానం ఇచ్చినవాడు అది సాధించుకోకుండా ఎలా వెళ్ళగలడు? కాని అది సాధించే సాధన మేమీకన్పించటంలేదు అలా రాత్రంతా ఆలోచించగా, ఆలోచించగా అతనికి విషయ మొకటి హఠాత్తుగా జ్ఞాపక మొచ్చింది అదేమిటంటే, రమణరావు రూములో ఒక ఫోటో ఉంది అది శ్రీ సత్యసాయిబాబా గారిది అంటే రమణరావు సత్యసాయిబాబాగారి భక్తుడన్నమాట! అప్పుడు సుబ్బారావుకి మధ్యాహ్నం కృష్ణారావుగారు చెప్పిన మాటలు జ్ఞాపక మొచ్చాయి కొన్ని నెలల్రితం రమణరావు శ్రీ సత్యసాయిబాబాగారి జన్మ దినోత్సవం రెండు రోజులు గొప్పగా జరిపాడట అంటే రమణరావు నిశ్చయంగా బాబాగారి భక్తుడన్నమాట

ప్రక్కింట్లో సూర్యారావుగారని ఒక స్కూలు మాష్టరుగారు కాపురం ఉంటున్నారు ఆయన తల్లి రాధమ్మగారు బాబాగారి భక్తురాలు రమణ




"వశీకరణశక్తి ఉంగరం బ్రహ్మాండంగా పనిచేస్తుందన్నావుగా మరి మా ఆవిడ మీద పనిచేయలేదేం ?"

రూము దొరికిందనీ, వెళ్ళిపోతున్నానని అతను చెప్పడానికి వస్తే, వాళ్లకు పిడుగుపడ్డట్లయింది. రమణరావు ఖాళీ చెయ్యడానికి కారణం కూడా చెప్పేశాడు 'రాధమ్మగారి కోరికమీద, ఆమె ఎడల గల గౌరవంకొద్దీ నేను మీ రూము ఖాళీ చేసేస్తున్నాను'' అన్నాడు, వెళ్ళిపోతూ ఈ విషయంలో రాధమ్మగారి సహకారం అర్థించినందుకు, సుబ్బారావు తనను ఎంతో తిట్టుకున్నాడు.

## ఇంటిపోని బోరు

ఇంట్లోని యావన్మందీ మౌనంగా వూరుకున్నా, దీక్షితులుగారు మాత్రం తనకు తోచిన మాటలనేశారు, "ఈరోజుల్లో కుర్రాళ్లకు భయభక్తులు లేవనుకుంటాంగాని నిజంగా వాళ్ళకున్న భక్తి శ్రద్ధ లెవరికీ ఉండవు ఆమె చెప్పడం, ఈ యువకుడు ఖాళీ చెయ్యడం, చాలా ప్రశంసనీయం. అందుకే నేను మా పిల్లలకు దేశ నాయకుల పేర్లు పెట్టాను. మా నెహ్రూ ఎంత బుద్ధిమంతుడో చెప్పలేం వాడిలో సుభాష్‌బోసు పోలికలున్నాయని అనుకునే వాళ్లం '' అని ఆయన చెప్తూంటే భారతీ, సుశీలల మొహం లోని దీనత్వం చూసిన సుబ్బారావు బాధతో కృంగిపోయాడు భవిష్యత్తు నూహించుకుంటూ కృష్ణారావుగారు భార్యామణికి పెత్రెగా మివ్వడానికి నిశ్చయించారు. ★




రెక్సోనా మీ చర్మంతో నల్లావ మాడి దిన దినానికీ శరీరసౌందర్యాన్ని హెచ్చింపుతుంది. అబ్బురం కాదు, రెక్సోనాలో 'కేడిల్' వున్నది...
చర్మానికి సొగసుగలిగించే నూనెల మిశ్రమం, దానిలో ఎక్కువగా ఆనందకరమైన పరిమళం వున్నది—మీ శరీరాన్ని అతి సౌందర్యంగాను, తాజాగాను, సువాసనగాను వుంచుతుంది

**కేడిల్‌తో గూడిన రెక్సోనా మీ చర్మానికి గుణకారి**

RX. 24-140 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి